ఉపాధి పనులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

మిరుదొడ్డి, అక్టోబర్ 25 : రాష్ట్రంలోని ప్రజలందరికీ ఉపాధి పనులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని సీఆర్డీ బృందం సభ్యుడు ఎండీ.హబీబ్‌ఖాన్ అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండలంలోని అందెలో సీఆర్డీ బృందం పర్యటించి 2024లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేసిన పనులను పరిశీలించి 2025లో చేసే పనుల కోసం ప్రణాళిక తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో ప్రజలకు పనులు కల్పించి సకాలంలో డబ్బులు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగుల గణేశ్‌రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలి

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 25 : ఉపాధ్యాయులకు నష్టం కలిగించే సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పింఛన్ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని టీపీటీఎఫ్ ఉపాధ్యాయ శాఖ సీనియర్ నాయకుడు జి.తిరుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి, మోతె, జంగపల్లి, ఖాజీపూర్ పాఠశాలల్లో టీపీటీఎఫ్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఐదు డీఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి యాదయ్య, ఉపాధ్యాయులు నర్సింహారెడ్డి, మల్లేశం, శివాజీ, బాలకృష్ణ, నరేశ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

శ్రీసుమన గ్రూపు సమస్య పరిష్కరించాలి

హుస్నాబాద్‌టౌన్,అక్టోబర్ 25: గ్రూపులో అప్పులు ఉన్నప్పటికీ తమకు తెలియకుండా కొత్తసంఘాన్ని ఏర్పాటు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ పట్టణంలోని రెండోవార్డుకు చెందిన పలువురు మహిళలు ప్రజాప్రతినిధులు, అధికారులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. శ్రీసుమన గ్రూపునకు చెంది న సభ్యులు సుద్దాల పద్మ, ఆరె సుగుణ మాట్లాడుతూ తాము సంఘంలో కలిసి ఉన్నప్పటికీ కొందరు కావాలని గ్రూపును వేరుచేశారని వారు ఫిర్యాదు చేశారు. పైగా సంఘంలో అప్పులు ఉన్నప్పటికీ తిరిగి అప్పులు ఇప్పించారని ఇదేమిటని అడిగేందుకు వస్తే పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సంఘానికి కొత్తరుణాలు రాకుండా ఇబ్బందులు పడుతున్నామని తమపై ఎందుకు కక్షసాధిస్తున్నారని వారు ప్రశ్నించారు. దీనిపై స్పందించిన చైర్‌పర్సన్ ఆకుల రజిత వెంకన్న, కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్ మెప్మాకోఆర్డినేటర్ రాజు, ఆర్పీ స్వర్ణలతను పిలిపించి వివాదం రాకుండా చూడాలని ఆదేశించారు. మహిళా సంఘాలకు అప్పు లు చెల్లించకుండా కొత్తగా సంఘం ఏర్పాటు చేయడం సరికాదని, ఇలాంటివి మరోమారు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. తక్షణమే శ్రీసుమన గ్రూపు సమస్యను పరిష్కరించాలని చైర్ పర్సన్ కమిషనర్ టి. మల్లికార్జున్‌గౌడ్, మెప్మా కోఆర్డినేటర్ రాజుకు సూచించారు. అప్పులు ఉన్నా యా లేవా తమకు తెలియదని పీడీనుంచి అప్రూవ్ రావడం జరిగిందని కోఆర్డినేటర్ రాజు, సభ్యులు ఊరికివెళ్తున్నారని రాయడం జరిగిందని, ఇందులో కొత్తగ్రూపుకు తీర్మానం ఇవ్వలేదని ఆర్పీ స్వర్ణలత వివరించారు. మరోసారి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మెప్మాపై ఉందన్నారు.

సభను విజయవంతం చేయాలి

హుస్నాబాద్, అక్టోబర్ 25: సిద్దిపేటలో ఈ నెల 28న నిర్వహించనున్న మాదిగల ధర్మయుద్ధ సన్నాహక సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి శ్రీనివాస్‌మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం హుస్నాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. నాయకులు యాదగిరి, పరశురామ్, ప్రకాశ్, వెంకటస్వామి, హరికిషన్, సంపత్, ఫ్రాన్సిస్, బాలు, మల్లేశ్, రవి, సతీశ్ పాల్గొన్నారు.

అక్రమంగా పశువధశాలకు తరలించడంపై ఫిర్యాదు

హుస్నాబాద్, అక్టోబర్ 25: హుస్నాబాద్ వారసంత నుంచి అక్రమంగా పశువధ శాలకు పశువులను తరలించడాన్ని బీఎస్పీ నాయకులు శుక్రవారం అడ్డుకున్నారు. అనంతరం పశువుల అక్రమ తరలింపును అడ్డుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ మల్లి కార్జున్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ అంగడిలో వెటర్నరీ వైద్యుడి పరీక్షల అనంతరమే పశువులను ఇతర ప్రాంతాలకు తరలించాలనే నిబంధన ఉన్నప్పటికీ అంగడి నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అంగడి నిర్వాహకులతో కుమ్మక్కైన వ్యాపారులు ఆరోగ్యంగా ఉన్న పశువులను కూడా కొనుగోలు చేసి పశువధ శాలకు తరలిస్తున్నారన్నారు. ప్రతి వారం వందలాది పశువులు హుస్నాబాద్ ప్రాంతం నుంచి తరలిపోతున్నాయని, దీని వల్ల ఈ ప్రాంతంలో పశువుల సంఖ్య తగ్గిపోతున్నదన్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే అక్రమ రవాణాను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ నాయకులు సుధాకర్, రాంబాబు, శంకర్ పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం ధర్నా

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 25 : పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట అర్బన్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ముందుగా కొత్త బస్టాండ్ నుంచి తహసీల్ కార్యాలయం వరకు ఎస్ఎఫ్ఐ నాయకులు ర్యాలీగా వచ్చి బైఠాయించారు. అనంతరం తహసీల్దార్ సలీంకు ఎస్ఎఫ్ఐ నాయకులు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సంజీవ్ మాట్లాడుతూ.. స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

గజ్వేల్‌లో...

గజ్వేల్, అక్టోబర్ 25: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న రూ.6500 కోట్లకు పైగా రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో అనిల్, కౌశిక్, కార్తీక్, రాజు, రాజశేఖర్ పాల్గొన్నారు.

విడుదల చేయాలి

సిద్దిపేట,అక్టోబర్25: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయకుంటే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై మిలిటెంట్ పోరాటాలు చేస్తామని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి హెచ్చరించారు. జిల్లా కేంద్రంలో ఎల్ల గురువారెడ్డి భవన్‌లో జరిగిన ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం రావడానికి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల సహకారం ఉందన్న విషయం రేవంత్‌రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. ఫీజు బకాయిలను ఈనెల 27లోపు విడుదల చేయకపోతే 'చలో ఇందిరాపార్కు' నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సంగెం మధు,జేరిపోతుల జనార్దన్,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగళ్ల నరేశ్,జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్నకుమార్, నాయకులు యాసిన్,కార్తీక్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

గజ్వేల్, అక్టోబర్ 25: రాజీవ్ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు చర్యలు చేపట్టారు. శుక్రవారం దుద్దెడ నుంచి వంటిమామిడి రాజీవ్ రహదారి వరకు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను పరిశీలించారు. రాజీవ్ రహదారిపై 30బ్లాక్ స్పాట్లను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించారు. సీఐలు సైదా, లతీఫ్, మురళి, ఎస్సైలు శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, విజయ్‌కుమార్, సిద్దిపేట హెచ్ఆర్ డీజీ విజయభాస్కర్, రవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సిద్దిపేటలో...

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 25 : రోడ్డు ప్రమాదాల నివారణకు సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ నడుం బిగించారు.రాజీవ్‌రహదారి నర్సాపూర్ చౌరస్తా నుంచి రంగీలా దాబా వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్ల పొదలను ట్రిమింగ్ మిషన్,కూలీలలో తొలిగించారు.

నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలి



బెజ్జంకిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

హుస్నాబాద్, అక్టోబర్ 25: హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ఏర్పాట్లు, కొనుగోళ్ల వివరాలు, ఇతర సౌకర్యాలపై స్థానిక అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి తెచ్చే ధాన్యం 14-15శాతం మాయిశ్చర్‌తో ఉండాలని, ఇది సివిల్ సప్లయ్ నిబంధన అని చెప్పారు. ఇందుకు రైతులు అభ్యంతరం తెలిపారు. కొన్నేండ్లుగా ధాన్యం 17శాతం, మొక్కజొన్నలు 15శాతం మాయిశ్చర్ ఉంటే కొనుగోలు చేశారని, ఈ సీజన్‌లో 14శాతం మాయిశ్చర్ అంటే రైతులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే అకాల వర్షాలతో సతమతమవుతుంటే మాయిశ్చర్ పేరుతో రైతులను మళ్లీ ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. ధాన్యం మాయిశ్చర్‌ను బట్టి కొనుగోళ్లు చేయాలని సివిల్ సప్లయ్ అధికారులను అదనపు కలెక్టర్ ఆదేశించారు. తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

బెజ్జంకిలో...

బెజ్జంకి, అక్టోబర్ 25: మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ధాన్యంలోని తేమ శాతాన్ని పరిశీలించారు. నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఆయన వెంట జడ్పీ సీఈవో జయదేవ్ ఆర్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, ఏపీఎం నర్సయ్య, సీసీ సారయ్య ఉన్నారు.

ఆయా గ్రామాల్లో..

మండలంలోని గాగిల్లాపూర్, ముత్తన్నపేట, బెజ్జంకి క్రాసింగ్, గుగ్గిళ్ల, తిమ్మాయ్యపల్లి, రేగులపల్లి, చీలాపూర్, పెరుకబండ, గుండారం, కల్లెపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ తన్నీరు శరత్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సీఈవో శ్రీనివాస్, ఏపీఎం నర్సయ్య, డైరెక్టర్లు, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు దామోదర్, పార్టీ మండలాధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, రైతులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

దళారులకు విక్రయించొద్దు

చిన్నకోడూరు,అక్టోబర్ 25: రైతులు పండించిన ధాన్యాన్ని మధ్య దళారులకు విక్రయించకుండా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు అన్నారు. చిన్నకోడూరు మండలంలోని రామునిపట్ల, కస్తూరిపల్లి, ఒబులాపూర్ గ్రామాల్లో గంగాపూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ధాన్య కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సొసైటీ సీఈవో నాగరాజు, సిబ్బంది పరుశురాములు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో...

మండల కేంద్రమైన చిన్నకోడూరుతో పాటు మండలంలోని గోనెపల్లి, ఇబ్రహీంనగర్, మాచాపూర్, గంగాపూర్, కిష్టాపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ ఏపీఎం.ఆంజనేయులు ప్రారంభించారు. సిబ్బంది, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నంగునూరు, అక్టోబర్ 25: మండలంలోని బద్దిపడగ, జేపీతండా, అప్పాలయచెరువు, మగ్ధూంపూర్, నాగరాజుపల్లి గ్రామాల్లో పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ సరిత ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ లింగం, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఏఈవోలు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులు వాడాలి

సిద్దిపేట అర్బన్: రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో శ్రీనాథ్

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 25 : రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి.. సేంద్రియ ఎరువులను విరివిగా వినియోగించాలని సిద్దిపేట అర్బన్ మండల వ్యవసాయాధికారి శ్రీనాథ్ రైతులకు సూచించారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు భూసార పరీక్షలు చేయించాలని, నేలలోని పోషకాల లభ్యత తెలుసుకొని వాటికి అనుగుణంగా ఎరువులు వాడాలని సూచించారు. ఎన్ఎఫ్ఎల్ ఏరియా మేనేజర్ విజయ్, ఏఈవో శ్రీకాంత్ పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన అధికారులు

నారాయణరావుపేట, అక్టోబర్ 25 : మండలంలోని గుర్రాలగొందిలో ఏడీఏ పద్మ ఆధ్వర్యంలో శుక్రవారం వరి పంట, ఆయిల్ పామ్ మొక్కలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఏఈవో మౌనిక, రైతులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్ 25: ధూళిమిట్ట మండలంలోని తోర్నాలలో బైరాన్‌పల్లి పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో సుమారు 80 పశువులకు శుక్రవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకితే పశువులకు తీవ్ర జ్వరం వస్తుందన్నారు. కాలి గిట్టల మధ్య పుండ్లు ఏర్పడుతాయన్నారు. నోటిలో పుండ్లు ఏర్పడి మేత మేయలేక పశువులు నీరసించిపోతాయన్నారు. దీంతో పాల దిగుబడి తగ్గుతుందన్నారు. వీఏ రాజశేఖర్, వోఎస్ వినయ్‌కుమార్, గోపాల మిత్రలు ఆంజనేయులు, రాములు పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 25 : క్యాన్సర్‌తో అప్రమత్తంగా ఉండాలని వైద్యుడు భరత్‌కుమార్ సూచించారు.సిద్దిపేట స్ఫూర్తి లయన్స్ క్లబ్ సహకారంతో శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా స్టార్ దవాఖాన డాక్టర్లు భరత్‌కుమార్,చిన్నబాబు మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, స్ఫూర్తిలయన్స్ క్లబ్ మాజీ జిల్లా గవర్నర్ మామిడాల శ్రీనివాస్,వైస్ ప్రిన్సిపాల్ అయోధ్యరెడ్డి,అధ్యాపకులు సుదర్శనం,మధుసూదన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పట్ల కాంగ్రెస్ నేతలకు చిత్తశుద్ధి లేదు

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో

చేర్యాల, అక్టోబర్ 25 : ఒకప్పుడు నియోజకవర్గంగా కొనసాగి నేడు మండల స్థాయికి పడిపోయిన చేర్యాల ప్రాంతాభివృద్ధిపై అధికార పార్టీ నేతలకు చిత్తశుద్ధి లేదని సీపీఎం మండల కార్యదర్శి కొంగరి వెంకట్‌మావో, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడిగె కృష్ణారెడ్డి ఆరోపించారు. మండలంలోని తాడూరులో మహాసభ శుక్రవారం నూకల కనకయ్య అధ్యక్షతన జరిగింది. అనంతరం గ్రామశాఖ అధ్యక్షుడిగా ఈరి సిద్ధయ్య, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా నూకల మహేశ్‌ను ఎన్నుకున్నారు. నాయకులు శ్రీనివాస్, ఎల్లయ్య, నర్ర కృష్ణారెడ్డి, చెరుకు సాయిలు, భాస్కర్, యాదగిరి, నర్సయ్య, లింగం, సాగర్ పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటాం



కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 25 : కార్యకర్తలను కాపాడుకుంటామని బీఆర్ఎస్ కొండపాక మండలాధ్యక్షుడు కుమార్‌యాదవ్ అన్నారు. మండలంలోని దుద్దెడకు చెందిన శ్రీనివాస్ మృతిచెందాడు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మృతుడి భార్య రేణుకకు బీఆర్ఎస్ బీమాకు సంబంధించి రూ.2లక్షల చెక్కును అందజేశారు. శ్రీరాములు, భాను, రాకేశ్‌గౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైకుంఠధామానికి స్థలం అప్పగింత



కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 25 : కొండపాక మండలంలోని దమ్మక్కపల్లిలో ఎస్సీ కాలనీ వాసుల వైకుంఠధామం కోసం 3 గుంటల స్థలాన్ని భారత జాగృతి రాష్ట్ర కార్యదర్శి అనంతుల ప్రశాంత్ కాలనీ వాసులకు అప్పగించారు. శుక్రవారం మూడు గుంటల భూమికి సంబంధించిన పత్రాలను కాలనీ వాసులకు అందజేశారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

రైతు మహేందర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

కొమురవెల్లి, అక్టోబర్ 25 : పంట రుణమాఫీ కాకపోవడంతో వ్యవసాయాధికారులు, బ్యాంకు చుట్టూ తిరిగి విసుగు చెంది మండలంలోని మర్రిముచ్చాలకు చెందిన వంగ మహేందర్‌రెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండలంలోని కిష్టంపేటలో ఇటీవల మృతిచెందిన బొంగు వెంకట్‌రెడ్డి, పెద్దకుల వెంకటరాములు కుటుంబాలతో పాటు తపాస్‌పల్లిలో అనారోగ్యానికి గురైన గ్రామశాఖ అధ్యక్షుడు మల్కని శ్రీకాంత్‌ను పరామర్శించారు. రైతు బంధు సమితి గ్రామ మాజీ కో ఆర్డినేటర్ కంకణాల నరేశ్ తల్లి అనారోగ్యంతో మృతిచెందగా అతడి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గీస భిక్షపతి, మాజీ వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, సీనియర్ నాయకులు తలారి కిషన్, బొడిగం కృష్ణారెడ్డి, బొంగు రాజేందర్‌రెడ్డి, గురువయ్యగౌడ్, నాగమల్ల భిక్షపతి, గొల్లపల్లి కిష్టయ్య, నాగమల్ల శ్రీనివాస్, కొండ శ్రీధర్, బుడిగె రమేశ్, పుట్ట కనకరాజు, మాజీ సర్పంచ్‌లు పచ్చిమండ్ల స్వామిగౌడ్ వంగ రాజి, బద్దిపడిగె నర్సింహారెడ్డి, బీమనపల్లి కరుణాకర్ పాల్గొన్నారు.

కాళేశ్వరం జలాలు రాజాపేట మండలానికి అందించాలి

జగదేవపూర్ కాళేశ్వరం కాల్వను సందర్శించిన రాజాపేట మండల నాయకులు

జగదేవపూర్ అక్టోబర్25: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మల్లన్నసాగర్ జలాశయం నుంచి 15వ ప్యాకేజీ ద్వారా యాదాద్రిభువనగిరి జిల్లా రాజాపేట మండలానికి సాగు నీరు అందించి మండలంలోని అన్ని చెరువులు నింపి రైతులను ఆదుకోవాలని రాజాపేట మండల నాయకులు కోరారు. శుక్రవారం జగదేవపూర్ మండలంలోని కాళేశ్వరం ప్రాజెక్టు 15 ప్యాకేజీ కాల్వను వారు సందర్శించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నట్టుతిరుమలేశ్, మాజీ మదర్ డెయిరీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్ రాంరెడ్డి, మాజీ సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ గోపాల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, మాజీ సర్పంచ్‌లు గుంటి కృష్ణ, నరేందర్, నర్సింహారెడ్డి, వీరేశం, వెంకటేశ్వర్‌రెడ్డి, జశ్వంత్, కుదురురాజు,ఉప్పలయ్యగౌడ్, యాదగిరిగౌడ్, సామల రమేశ్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

మద్దూరు(ధూళిమిట్ట), అక్టోబర్25: మద్దూరు మండలంలోని లద్నూర్, ధర్మారం గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా 2024-25లో చేపట్టిన పనులను రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణమూర్తి శుక్రవారం పరిశీలించారు. 2025-26లో చేపట్టే పనుల గుర్తింపు విధానాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఏపీడీ శివాజీ, లైసన్ ఆఫీసర్ నూరొద్దీన్, ఎంపీడీవో రామ్మోహన్, ఈసీ పరశురాములు, టీఏలు దేవేందర్, శ్రీనివాస్, వెంకటమ్మ, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, అనిత పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 25 : సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని బీఆర్ఎస్ కొండపాక మండలాధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ అన్నారు. కొండపాక మండలంలోని దుద్దెడకు చెందిన పలువురు దవాఖానలో చికిత్స పొందగా బాధితులకు ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం ఆయన అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు చిక్కుడు భాను, పల్లె బాబు, ముగ్ధుమ్, బస్వారాజ్, నవీన్‌చంద్, నరేందర్‌గైడ్, బస్వరాజ్, కరుణాకర్, రాకేశ్, నిఖిల్ పాల్గొన్నారు.

గ్రంథాలయాల ఏర్పాటుకు కృషి

హుస్నాబాద్, అక్టోబర్ 25: జిల్లాలో గ్రంథాలయాల ఏర్పాటుకు ప్రత్యేక కృషి చేయనున్నట్లు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి తెలిపారు. శుక్రవారం హుస్నాబాద్‌లో నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని ఆయన సందర్శించి నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ భవన నిర్మాణానికి ఇప్పటికే రూ.50లక్షలు మంజూరయ్యాయని, మరో రూ.30లక్షలు ఇటీవల మంజూరు అయినట్లు చెప్పారు. జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, మిరుదొడ్డిలో త్వరలోనే గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులు, విద్యార్థులకు గ్రంథాలయాలు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

చంద్రసేనకు ఘన నివాళి

సిద్దిపేట టౌన్,అక్టోబర్ 25 : వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు చంద్రసేన గుప్తా వర్ధంతి శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక వైశ్యభవన్ ఎదుట ఆయన విగ్రహానికి వైశ్య ప్రతినిధులు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షుడు గంప శ్రీనివాస్ మాట్లాడారు. అంతకు ముందు యాచకులకు బియ్యం, కిరాణా సరుకులు అందజేశారు.కార్యక్రమంలో వనిత క్లబ్ అధ్యక్షురాలు మర్యాల వాణి,నేతి వేణు,పూల్లూరు శ్రీనివాస్,మంకాల శ్రీన